# బైబిల్ యొక్క
# పరిశీలన

Dr. DAVID A. DEWITT

# ప్రారంభము

ఆత్మీయ ఎదుగుదల జ్ఞానమునకు ప్రారంభము, దేవుని యొక్క వాక్యము. ఆయన ఎవరు మరియు ఆయన ఏమి చేసెను మరియు ఆయన చెప్పిన వాటిని వారు చేసెనా అని దేవుడు, ఆయన ప్రజలకు ఎక్కువ కాలం చెప్పెను. దీనిని అనుసరించడానికి మరియు విధేయత కలిగి ఉండడానికి, అర్థం చేసుకోవడానికి జ్ఞానం తోడ్పడుతుంది.

హోషేయ ప్రవక్తతో దేవుడు ఈ విధముగా చెప్పెను " నా జనులు జ్ఞానము లేనివారై నశించుచున్నారు" (హోషేయ 4:6)

అపోస్థలుడైన పౌలు ఈ విధముగా చెప్పెను"............ వారు దేవుని యందు ఆసక్తిగలవారని వారినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను; అయినను వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు "(రోమా 10:2)

కొలస్సిలోని ప్రజలు విశ్వాసులుగా మారారని పౌలు వినప్పుడు ఆశతో ఈ విధముగా వ్రాసెను " ........... అందుచేత ఈ సంగతి వినిననాటి నుండి మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకముగలవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై, ప్రతి సత్కార్యంలో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టుము " (కొలస్సి 1:9-10)

దేవునితో సంబంధం కలిగి ఆయనలో ఎదుగుటకు మనకు ఈ జ్ఞానము తప్పనిసరి అని మనము తెలుసుకోవాలి.

దేవునిలో జ్ఞానమును పెంపొందించుకొనడానికి సరియైన ప్రారంభము ఇదే బైబిల్ పరిశీలన. నేర్చుకోవడానికి సరియైన గొప్ప మార్గములు ఉన్నప్పటికిని ప్రారంభమునకు అవి తప్పనిసరి కాదు. మనము దుక్కు దున్నినప్పుడు ఒక బంతి పడితే కనుగొనడం సులువు కాని ఆయన చేసిన పనులు మనకు సరిగ్గా కనిపించకపోవచ్చు.

బైబిల్ మొక్క పరిశీలనను తెలుసుకోవడం ప్రారంభించడానికి సరియైన స్థలము పాత నిబంధన గ్రంథములో దేవుని యొక్క ప్రారంభము ఆదికాండము.

## విషయసూచిక

ప్రారంభము ..........................................................................................................

**పాత నిబంధన గ్రంధము**

మొదటి 2000 సంవత్సరములు .......................................................................................

మూలపురుషులు ఆదాము నుండి అబ్రహాము వరకు .........................................................

పటము .....................................................................................................................

రెండవ 2000 సంవత్సరములు భాగము 1

అబ్రహాము నుండి దావీదు వరకు యునైటెడ్ కింగ్‌డమ్ ....................................................

పటము .....................................................................................................................

రెండవ 2000 సంవత్సరములు భాగము 2

పాత నిబంధన గ్రంధము ముగింపు దావీదు నుండి దానియేలు వరకు ....................................

పటము .....................................................................................................................

39 పాత నిబంధన పుస్తకములు ......................................................................................

పటము .....................................................................................................................

రెండవ 2000 సంవత్సరములు భాగము 3

మధ్య నిబంధన కాలము ...............................................................................................

తొలగించదగ్గ పటము

పటము .....................................................................................................................

**క్రొత్త నిబంధన గ్రంధము**

యేసు క్రీస్తు జీవితము, భాగము –1 ...............................................................................

పటము .....................................................................................................................

అపొస్తలుల కార్యములు మరియు ఎఫెసీయులు భాగము– 1 ..............................................

పటము

అపొస్తలుల కార్యములు మరియు ఎఫెసీయులు భాగము– 2

పటము

**ఉపగ్రంధము**

పారశీయులు, సద్దుకయులు మరియు ఎసెన్నెస్‌ల యొక్క ఆరంభము ..........

సంబంధిత భావనలు – పాఠశాలలోని విద్యార్థులు యొక్క ఉద్దేశ్యము..........

# పాత నిబంధన గ్రంధము

# మొదటి 2000 సంవత్సరములు

## మూలపురుషులు ఆదాము నుండి అబ్రహాము వరకు

పాత నిబంధన గ్రంధములో 4000 సంవత్సరములు తెలుసుకుందాము అయితే మొదటి 2000 సంవత్సరములు లేదా పాత నిబంధన గ్రంధములో సగభాగము మోషే యొక్క మొదటి పుస్తకముగా పిలువబడే ఆదికాండము మొదటి 11 అధ్యాయాలలో చూస్తాము అవేవనగా 1 & 2 అధ్యాయాలలో సృష్టిని గురించి, 5 మరియు 10 వ అధ్యాయాలలో వంశావళిని గురించి తండ్రి మరియు కుమారుల వివరములను గురించి 6,7 & 8 వ అధ్యాయములలో నోవహు మరియు జల ప్రవాహం గురించి, 9వ అధ్యాయంలో ఇంద్ర ధనస్సు గురించి వాగ్ధానము (అధ్యాయము 6–8లో ఇంద్ర ధనస్సు వర్షమును అనుసరిస్తుంది అని మనము గమనించాలి) మరియు 11వ అధ్యాయంలో బబేలు గోపురం గురించి. (11వ నంబరు చూడడానికి చిన్న గోపురం వలె ఉంటుంది అని గుర్తుంచుకొనవలెను).


ఆదికాండము 12వ అధ్యాయము అబ్రహాముతో ప్రారంభమవుతుంది. మనము ఇప్పుడు క్రీ.పూ. 2000 సంవత్సరముల వరకు చూసాము) ఆదికాండము 12వ అధ్యాయం తరువాత ప్రతి ఒక్క అధ్యాయమును మనము అధ్యాయనము చేయలేము. అయితే ఈ పుస్తకములో ఉన్న పెద్ద కార్యములను మనము నేర్చుకున్నాము. అబ్రహాము ఒక పెద్ద పట్టణములో ఊరు అను చిన్న గ్రామములో జన్మించెను. శారా (అబ్రహాము భార్య), అబ్రహాము, లోతు (అబ్రహాము సహోదరుడు) మరియు తెరాహు (అబ్రహాము తండ్రి) (ఆదికాండము 11:31) నలుగురి పేర్లలోని మొదటి అక్షరములను కలిపితే వచ్చే పదం “SALT” అని మనం గమనించాలి వారు నలుగురు “ఊరు” ను విడిచిపెట్టి హారాను వెళ్లెను హారాను వెళ్ళిన తరువాత తెరాహు చనిపోయెను. దేవుడు అబ్రహామునకు వాగ్ధానం చేసిన విధముగా (1) భూమి (2) కుటుంబము (3) ఆశీర్వాదము ఇచ్చెను. అబ్రహాము కనానుకు వెళ్ళినట్లయితే ఏమి చేసెను (ఆదికాండము 12:5)


ఇప్పుడు మనము ముగ్గురు ముఖ్యమైన వ్యక్తుల గురించి తెలుసుకుందాము. క్రీ.పూ. 4000 సంవత్సరములో ఆదాము గురించి క్రీ.పూ. 3000 సంవత్సరములో నోవహు గురించి మరియు క్రీ.పూ. 2000 సంవత్సరములో అబ్రహాము గురించి తెలుసుకుందాము. ఆదాము కాలంలో సృష్టి మూల కార్యము మరియు అబ్రహాము కాలములో మూల కార్యము కనానుకు వెళ్ళుట (ఈ రోజు ఇశ్రాయేలీయులు) జలప్రవాహమునకు ముందు ప్రజలు 90 సంవత్సరములు జీవించెను నోవహు 500 సంవత్సరములు జీవించెను, క్రీ.పూ. 2500 సంవత్సరములలో ఏది ముఖ్యమైన మూలకార్యము (ఆదికాండము 6–8).

కనానులో అబ్రహామునకు ఇద్దరు కుమారులు కలిగెను : ఇష్మాయేలు, అరబ్బులకు తండ్రి (ఆదికాండము 16:11-16) మరియు ఇస్సాకు, యూదులకు తండ్రి (21:1-5) బైబిల్‌లో ఇస్సాకును గూర్చి అనుసరింపబడెను. ఇస్సాకుకు ఇద్దరు కుమారులు ఏశావు మరియు యాకోబు (25:19-26) ఏశావు ఏదోమియులకు తండ్రి ఆయెను (36:1), కాని బైబిల్‌లో యాకోబును గురించి అనుసరింపబడెను (అధ్యాయములు 27-50) యాకోబు యొక్క పేరు ఇశ్రాయేలుగా మార్చబడెను (32:28), మరియు ఈయనకు 12 మంది కుమారులు కలరు, వీరు ఇశ్రాయేలులోని 12 గోత్రములకు మూల కారకులు (49:1-28) ఈయనకు ఒక కుమార్తె కూడా కలదు. ఆమె పేరు దీనా.


ఇక్కడ నలుగురు కుమారులను గురించి వ్రాయబడింది లేవి మోషే మరియు ఆయన సహోదరుడైన అహరోను వంశస్థులకు తండ్రి (నిర్గమకాండము 2:1) ప్రధానయాజకులందరు అహరోను సంతతి వారు (28:1) దావీదు వంశస్తులందరికి తండ్రి యూదా (1:16) (మత్తయి 1:3-6) మరియు 1000 సంవత్సరముల తరువాత, యేసు (1:16) బైబిల్‌లో ఇద్దరు ముఖ్యమైన వారు కలరు "సౌలు" అను పేరుగల వంశస్థులకు తండ్రి రాజైన సౌలు (1 సమూయేలు 9:1-12) మరియు క్రొత్త నిబంధన గ్రంధములో తార్సువాడైన సౌలు, ఈయనను అపొస్తలుడైన పౌలు అని పిలుచును (రోమా 11:1) బైబిల్‌లో తరువాత చిన్న కుమారుడైన యోసేపును గురించి కొనసాగింపబడుతుంది.


# మొదటి 2000 సంవత్సరములు
# మూలపురుషులైన ఆదాము
# నుండి అబ్రహాము వరకు




| మొదటి 2000 సంవత్సరములు | |
|---|---|
| బైబిల్‌లోని మొదటి 12 అధ్యాయములు: | |
| ఆదికాండము 1మరియు 2 } | ______________ |
| ఆదికాండము3 | ______________ |
| ఆదికాండము4 | ______________ |
| ఆదికాండము 5 | ______________ |
| ఆదికాండము 6, ఆదికాండము 7, ఆదికాండము 8 } | ______________ |
| ఆదికాండము 9 | ______________ |
| ఆదికాండము 10 | ______________ |
| ఆదికాండము 11 | ______________ |
| ఆదికాండము 12 | ______________ |




పైన ఈ పేజీలో ఇవ్వబడిన డబ్బాలో ఉన్న సంఖ్యలు ఆదికాండములోని అధ్యాయాలను సూచిస్తాయి.

# రెండవ 2000 సంవత్సరములు భాగము -1
# అబ్రహాము నుండి దావీదు వరకు మరియు ఐక్యత రాజ్యము

ఈ భాగములు క్రీ.పూ 2000 సంవత్సరములో అబ్రహాము గురించి, క్రీ.పూ 1500 సంవత్సరములో మోషే నుండి క్రీ.పూ 1000వ సంవత్సరములో దావీదు వరకు తెలియజేస్తుంది. ఈ చరిత్రలో పేరు పొందిన వారి యొక్క వివరణములకు సంబందించిన చిత్రములను చూడవచ్చు. ముఖ్యముగా, మనము వదిలివేసిన అబ్రహాము ముని మనువడు యోసేపుతో ప్రారంభించి, దావీదు కుమారుడైన సాలొమోనుతో ముగిస్తాము ఈ కాలమును 7 కార్యములుగా విభజింపవచ్చు.

**1) యోసేపు ఐగుప్తునకు వెళ్ళుట :** (ఆదికాండము 39:47) యేసేపు తన తండ్రి యాకోబునకు ఇష్టమైనవాడు (మార్చబడిన పేరు ఇశ్రాయేలు), కాని యోసేపు సహోదరులు తన పట్ల అసూయ కలిగి ఉన్నారు, అయితే వారు యోసేపును ఐగుప్తునకు బానిసగా అమ్మివేసెను. పోతిఫర్ అను పేరు గల ధనవంతుడు యోసేపును కొనెను అతను ఫరో యొక్క అంగరక్షక భటులకు అధికారిగా ఉండెను. (ఇతని పేరు ఈ విధంగా పలకాలి Pot- of -o fur తని పేరు గుర్తు పెట్టుకోవడానికి సహాయపడుతుంది) ఎందుకనగా యోసేపుకు పోతిఫర్ యొక్క భార్యతో ఎటువంటి సంబంధము లేదు, అయితే అందుకే ఆమె యోసేపును చెరసాలలో వేయించెను. అతను అక్కడ ఉన్నప్పుడు రాజుకు వచ్చిన కలకు అర్థం యోసేపు చెప్పెను. ఆ కలకు అర్థమేమనగా 7 సంవత్సరములు అధికముగా ఆహారము ఉండును. తరువాత 7 సంవత్సరములు ఆహారము ఉండదు/ కరువు సంభవించును అని అర్థం అతని తెలివితేటలకు మెచ్చి ఫరో యోసేపును తరువాతి 14 సంవత్సరములకు అహారమును భద్రపరచుటకు అధికారిగా నియమించెను. యోసేపు యొక్క నాయకత్వంలో ఐగుప్తు ఆహారమును భద్రపరచెను తరువాత 7 సంవత్సరములు కరువు వచ్చినను వారికి ఆహారము ఉండెను. కరువు /ఆకలి యోసేపు యొక్క కుటుంబమును ఐగుప్తుకు ప్రయాణమై వెళ్ళులాగున చేసెను.

**2) నిర్గమాకాండములో మోషే నడిపించుట:** (నిర్గమకాండము 3:20) ఇశ్రాయేలీయులు ఐగుప్తులో 430 సంవత్సరములు ఉండెను. వారి యొక్క జాతి 25 లక్షల మిలియన్ల ప్రజలుగా అభివృద్ధి చెందెను, కాని యేసేపు మరణించిన తరువాత వారు ఐగుప్తీయులకు బానిసలుగా ఉండెను క్రీ.పూ 1500 సంవత్సరముల తరువాత దేవుడు వారిలో నుండి క్రొత్త నాయకుడిని నియమిచెను. అతని పేరు మోషే అతను ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటకు తీసుకొనిపోయెను వారు ఎర్ర సముద్రమున ఆరిన నేలను నడిచి ఒక కొండను చేరెను దాని పేరు సీనాయి.

**3) ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రమును మరియు దేవుని యొక్క వివరాలను పొందుకొనుట:** (నిర్గమకాండము 20-40) సీనాయి కొండపైన దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు రెండు వస్తువులను ఇచ్చెను : 1) ధర్మశాస్త్రము మరియు 2) మందిరమును చేయు ప్రణాళిక, అయితే వారు ధర్మశాస్త్రమును పొందుకుని దేవుని యొక్క మందిరమును నిర్మించును (ముఖ్యముగా ఇది ప్రాముఖ్యమైన పరికరములతో దేవుని యొక్క మందసమును నిర్మించెను.


**4) ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించుట :** (ద్వితియోపదేశకాండము 1:6-4:43) ఇశ్రాయేలీయులు ఉత్తర భాగము నుండి దక్షిణ భాగమున ఉన్న కనాను పట్టణములో కాదేషు - బర్నియ వెళ్ళెను. అక్కడ వారు 12 మంది వేగులవారిని కనానునకు పంపెను మీరు దానిని స్వాధీన పరచుకొనుడి, మీ యొక్క తండ్రులకు దేవుడు, మీతో మాట్లాడును (1:21) ఎప్పుడైతే వేగులవారు వెనుతిరిగెనో, ఇద్దరు (యెహోషువ మరియు కాలేబు, ఈ విధముగా చెప్పెను "మేము పైకి వెళ్ళి అంతటిని స్వాదిన పరచుకొందుము " (సంఖ్యా కాండము 13:30) కాని మిగిలిన వారు ఈ విధముగా చెప్పెను "మేము ప్రజలకు వ్యతిరేకముగా వెళ్ళలేము, ఎందుకనగా వారు చాలా బలవంతులు (13:31) కాబట్టి, ఇశ్రాయేలీయులు కనానుకు వెళ్ళకూడదు అని నిర్ణయించుకొనెను, అయితే దేవుడు ఇశ్రాయేలీయులను 40 సంవత్సరములు అరణ్యములో సంచరించుమని ఆజ్ఞాపించెను. 20 సంవత్సరములు పైబడిన ప్రతిఒక్కరు (నిర్ణయము తీసుకున్న సమయానికి) మోషే, యెహోషువ, కాలేబులు తప్ప మిగిలిన వారందరు అరణ్యములోనే మరణించెను.

**5) యెహోషువ జయించిన ప్రదేశము :** (యెహోషువ 1-16) 40 సంవత్సరములు ముగిసిన తరువాత, ఇశ్రాయేలీయులు యొర్దాను నదికి తూర్పు మార్గమున జయించెను. అప్పుడు మోషే వారికి గొప్ప ప్రసంగమును బోధించెను (ద్వితియోపదేశకాండ పుస్తకము) తరువాత మరణించెను. దేవుడు ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి యెహోషువాను ఎన్నుకొనెను వారు యొర్దాను నదిని దాటి అక్కడ యెరికోను, హాయి, మరియు కనానులో చాలా ప్రదేశములను జయించెను.

**6) న్యాయాధిపతులు పరిపాలించిన ప్రదేశము :** (న్యాయాధిపతులు 1:16) యెహోషువ కాలము తరువాత న్యాయాధిపతులుగా పిలువబడే నాయకులు పరిపాలించెను. సంసోను మరియు సమూయేలు ఇద్దరు నాయకులుగా ఉండెను. సంసోను పొడవు జుట్టు కలిగినవాడు మరియు యుద్ధ వీరుడు, మరియు సమూయేలు మంత్రులకు నాయకుడు మరియు జ్ఞానము కలిగినవాడు.

**7) సౌలు దావీదు మరియు సొలొమోను పరిపాలించిన ప్రదేశము :** (1& 2 సమూయేలు, 1 రాజులు 1:11) న్యాయాధిపతుల కాలము తరువాత రాజులు మరియు ప్రవక్తలు వచ్చెను. మొదటి ముగ్గురు రాజులు ఎవరనగా సౌలు, దావీదు మరియు సొలోమోను. ఒక్కొక్కరు 40 సంవత్సరములు పరిపాలించెను అయితే దావీదు ప్రారంభమునుండి ప్రభుత్వమును సత్యముగా పరిపాలించెను.


# రెండవ 2000 సంవత్సరములు
# భాగము-1 అబ్రహాము నుండి
# దావీదు వరకు మరియు ఐక్యరాజ్యము




వ్యక్తి ________ వ్యక్తి ________ వ్యక్తి ________


కార్యక్రమము ________ కార్యక్రమము ________ కార్యక్రమము ________

2000 — 1500 — క్రీ.పూ 1000




**రెండవ 2000 సంవత్సరములు**

1. * ____________________
2. ____________________
3. ____________________
4. ____________________
5. ____________________
6. ____________________
7. ____________________



# రెండవ 2000 సంవత్సరములు భాగము -2
## దావీదు నుండి దానియేలు వరకు మరియు పాతనిబంధన గ్రంథము ముగింపు

ఈ భాగము దావీదు ( క్రీ.పూ 1000) తర్వాత కాలం నుండి దానియేలు (క్రీ.పూ 500) మరియు పాత నిబంధన (క్రీ.పూ 400) ముగింపు వరకు ఈ కాలము ఐదు కార్యములుగా విభజింపబడింది. ఏవైతే 8-12 అంకెలను ఇచ్చాయో అవి :

**8) రాజ్యము విడిపోవుట :** (1 రాజులు 12) సొలొమోను తర్వాత రాజ్యము రెండుగా విడిపోయెను. ఉత్తర దిక్కున ఉన్న రాజ్యము ఇశ్రాయేలుగా పిలువబడెను మరియు దక్షిణదిక్కున ఉన్న రాజ్యము యూదాగా పిలువబడెను. ఉత్తర రాజ్యమునకు మొదటి రాజు జెరూబాము (సోలోమోను యొక్క యుద్ధవీరుడు), దక్షిణ రాజ్యమునకు మొదటి రాజు రెహబాము (సోలోమోను యొక్క కుమారుడు).

**9) ఉత్తర రాజ్యము అష్షూరు దేశమునకు వెళ్ళుట :** (2రాజులు 12:25) ఉత్తర రాజ్యము ఇశ్రాయేలుగా పిలువబడెను. ఆ రాజ్యము 19 మంది చెడ్డ రాజులను కలిగి ఉండెను 200 సంవత్సరముల తరువాత ఆ రాజ్యమును అష్షూరు వారు జయించెను. (ఇక్కడి ప్రజలు బానిసలుగా ఉండెను). ఇక్కడ ముఖ్య విషయము, క్రీ.శ 1948లో ఇశ్రాయేలీయులు తిరిగి వారి రాజ్యమును పొందువరకు, కనాను ప్రదేశమునకు తిరిగి వెళ్ళలేదు.

**10) దక్షిణ సామ్రాజ్యము బబులోను దేశమునకు వెళ్ళుట.:** (2రాజులు 12-52,2 కోరిందీ 12-36) దక్షిణ సామ్రాజ్యము, యూదాగా పిలువబడెను, ఆ రాజ్యములో 19 మంది రాజులు 1 రాణి కలరు. వారిలో కొంతమంది రాజులు మంచివారు, కొంత మంది రాజులు చెడ్డవారు 300 సంవత్సరములు తరువాత బబులోను రాజ్యము యూదా రాజ్యమును జయించెను. (ఎవరైతే అష్షూరు వారి మీద ప్రపంచ నాయకులుగా ఉండెనో).

**11) దక్షిణ సామ్రాజ్యము 70 సంవత్సరములు బబులోనులో ఉండుట :** (2 కొరింధీ 36:5-21) యూదులు బబులోనులో 70 సంవత్సరములు ఉండెను, అయితే పరిశుద్ధ గ్రంథములో దానియేలు మీద దృష్టి పెట్టబడింది. బబులోను మిడేస్ మరియు పారశీయులు ఎవరైతే యూదులను యెరుషలేమునకు తీసుకొనిపోయెనో వారి పట్ల క్రూరముగా వ్యవహారించెను. వారిలో చాలా మంది యూదా గోత్రమునకు చెందినవారు , వారిని "యూదులు"గా పిలుస్తారు అంతే కాకుండా వారిలో బెన్యామినియులు మరియు లేవి గోత్రముల వారు కొందరు దక్షిణ సామ్రాజ్యములో ఉండిరి.

**12) యూదులు యెరుషలేమునకు తిరిగి వెళ్ళుట :** (2 దినవృత్తాంతములు 36:22-23, ఎజ్రా 1:1-21, నెహెమ్యా 2) క్రీ.పూ. 400 సంవత్సరములో 3 సమూహాములుగా ముగ్గురు నాయకుల నాయకత్వంలో


యెరుషలేమునకు తిరిగి వెళ్ళెను. ఎవరైతే మందిరమును తిరిగి నిర్మించెనో అతని ద్వారా అనగా జెరుబాబెలు ద్వారా మొదటి సమూహాము తిరిగి వెళ్ళెను, ఎజ్రా భక్తిగల మత సంబంధమైన నాయకుడిగా తిరిగి వెళ్ళెను, మరియు ఎవరైతే యెరుషలేము. గోడలను తిరిగి నిర్మించిరో అనగా నెహెమ్యా రాజ్యాంగ సంబంధమైన అధికారిగా తిరిగి వెళ్ళెను. ఈ వ్యక్తులు పాత నిబంధన ముగింపులో క్రీస్తు రాకడ గురించి ఆయన తిరిగి లేచుట గురించి దేవుని గురించి ముందుగా చెప్పెను.


పాత నిబంధన గ్రంధము 2000 సంవత్సరములు ఆదికాండము మొదటి 12 అధ్యాయములలో చూసాము.


రెండవ 2000 సంవత్సరములు ఈ 12 కార్యములు రూపములో చూసాము.

రెండవ 2000 సంవత్సరములలో పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనల మధ్య 400 సంవత్సరములు ఖాళీ ఉండెను. ఈ ఖాళీని మధ్య నిబంధన కాలము అని పిలుస్తారు ఈ కాలమును 11-12 పేజీలలో చూడవచ్చు.

# రెండవ 2000 సంవత్సరములు
# భాగము-2 దావీదు నుండి దానియేలు వరకు మరియు పాత నిబంధన ముగింపు




## రెండవ 2000 సంవత్సరములు

8 ______________________


9 ______________________

10 ______________________

11 ______________________

12 ______________________

12వ పేజీ వరకు కొనసాగింపు



# 39 పాత నిబంధన పుస్తకములు

బైబిల్‌లో 66 పుస్తకములు కలవు. పాత నిబంధనలో 39 పుస్తకములు కలవు, 4000 సంవత్సరములు ఇందులో చూసాము (సృష్టి క్రీ.పూ. 400 నుండి) మరియు క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు కలవు, ఇందులో 100 సంవత్సరములు కంటే తక్కువ చూసాము (క్రీస్తు పుట్టుక నుండి క్రీ.శ 96వరకు)

పాత నిబంధన గ్రంధములో 39 పుస్తకములు 3 భాగములుగా విభజింపబడెను. చారిత్రక పుస్తకములు, కావ్య పుస్తకములు మరియు సంభవించబోతున్న వాటికి సంబంధించిన పుస్తకములు.

**చారిత్రక పుస్తకములు :** ఆదికాండము నుండి ఎస్తేరు వరకు మీ బైబిల్‌లో ఇవ్వబడిన పట్టికలో మొదటి 17 పుస్తకములు చారిత్రక పుస్తకములు సాధారణంగా ఇవి మీరు చదివి పరిశీలించడానికి ఒక దాని వెంబడి ఒకటి క్రమముగా ఇవ్వబడినవి. ఆదికాండము ఐగుప్తులో యోసేపు మరియు అతని సహోదరులతో ముగుస్తుంది. 430 సంవత్సరముల తరువాత ఐగుప్తు దాసత్వము నుండి మోషే ఇశ్రాయేలీయులను నడిపించుట గురించి నిర్గమకాండము వర్ణిస్తుంది. నిర్గమకాండము 20వ అధ్యాయం నుండి లేవియకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితియోపదేశకాండము, మోషే వ్రాసిన ధర్మము, ఇశ్రాయేలీయులు అరణ్యములో 40 సంవత్సరములు ఉండుట గురించి కలిపి వ్రాయబడింది.

యెహోషువ గ్రంథము యెహోషువ యొక్క గెలుపును గూర్చి వ్రాయబడింది. న్యాయాదిపతుల గ్రంథము న్యాయాధిపతుల గురించి వ్రాయబడింది. రూతు న్యాయాధిపతులు కాల పరిమితిని తీసుకొనెను, సాధారణంగా 1సమూయేలు సౌలును గురించి, 2 సమూయేలు దావీదును గురించి, 1 రాజులు సొలొమోనును గురించి, 2 రాజులు ఇశ్రాయేలులోని 19 మంది రాజులు మరియు యూదాలోని 19 మంది రాజులను గురించి, 1&2 దినవృత్తాంతములు దావీదును గురించి మంచి యూదా రాజులు 19 మందిని గురించి పునర్విచారించెను. ఎజ్రా మరియు నెహెమ్యా బబులోను దాసత్వము నుండి  తిరిగి వచ్చిన దాని గురించి చర్చించెను, ఎస్తేరు గ్రంథము ఎవరైతే కొంత మంది యూదులు పెర్సియాలో ఉండెనో వారు చేసిన కార్యక్రమముల గురించి తెలియజేసెను.

**కావ్య పుస్తకములు :** యోబు నుండి పరమగీతములు వరకు, యోబు బహుశా నోవహు మరియు అబ్రహామునకు మధ్య కొంత కాలము నివసించెను కీర్తనలు ముఖ్యముగా దావీదుచే వ్రాయబడెను. సామెతలు, ప్రసంగి మరియు పరమగీతములు సొలొమోనుచే వ్రాయబడెను.

**సంబవించబోతున్న వాటిని గురించి చెప్పు పుస్తకములు :** ఇవి మూడు రకములైన పుస్తకములుగా ఉండెను. కొన్ని బబులోనియులు పరదేశీయులుగా ఉండుటకు ముందు, పరదేశీయులుగా ఉన్న కాలము మరియు పరదేశీయులుగా ఉన్న తరువాత

మొదట “పరదేశీయులుగా ఉన్న తరువాత” భాగం గురించి నేర్చుకోవడం సులువు ఎందుకనగా ఇవ్వబడిన పట్టికలో ఆకరు మూడు పుస్తకములు – హగ్గయి, జెకర్యా మరియు మలాకీ అని మనము చూచాము.

ఇంకా రెండు “ పరదేశీయులకు” సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి, అందులో ఒకటి మీకు ముందుగానే తెలుసు– దానియేలు (7వ పేజీ), మిగిలిన పరదేశీయులకు సంబంధించిన పుస్తకము యెహేజ్కేలు.

“ పరదేశీయులుగా ఉండుటకు ముందు” పుస్తకములు రాజ్యము విభజింపబడిన కాలములో వ్రాయబడింది, అవేవనగా ఇశ్రాయేలీయుల 19 మంది రాజులు, యూదుల 19 మంది రాజుల కాలము ఈ పుస్తకములు కూడా మూడు భాగములుగా ఉండెను.

1) అన్యదేశస్థులకు సంబంధించిన పుస్తకములు, యోనా నినివె గురించి వ్రాసెను మరియు ఒబద్యా ఏదోము గురించి వ్రాసెను.

2) ఉత్తర సామ్రాజ్యమునకు సంబంధించిన పుస్తకములు, హోషెయ, యోవేలు మరియు ఆమోసు.

3) దక్షిణ సామ్రాజ్యమునకు సంబంధించిన పుస్తకములు, మిగిలిన వాటిలో సులువైనవి. కాబట్టి మనము వీటిని చూడువలసిన అవసరం లేదు (చెప్పాలంటే యెషయా మరియు మీకా వంటివి), ఇప్పుడు ఇది దక్షిణ సామ్రాజ్యపు వారు “పరదేశీయులుగా ఉండుటకు ముందు” పుస్తకము.

# 39 పాత నిబంధన పుస్తకములు

ఈ పేజీని మరియు 9వ పేజీని చదివిన తరువాత మీ సొంత బైబిల్‌లోని ముందు ఇవ్వబడిన పాత నిబంధన పుస్తకముల పేర్ల పట్టికను మీకు మీరుగా పరిశీలించి ఒక్కొక్క దానిని చదువుకొనండి.

1. ఆదికాండము
2. నిర్గమ కాండము
3. లేవియకాండము
4. సంఖ్యాకాండము
5. ద్వితీయోపదేశకాండము
6. యెహోషువ
7. న్యాయాధిపతులు
8. రూతు

9 & 10 1 & 2 సమూయేలు

11 & 12 1 & 2 రాజులు

13 & 14 1 & 2 దినవృత్తాంతములు

15. ఎజ్రా
16. నెహెమ్యా
17. ఎస్తేరు

---

18. యోబు
19. కీర్తనలు
20. సామెతలు
21. ప్రసంగి
22. పరమగీతములు

---


| | |
|---|---|
| 23. యెషయా | దక్షిణ సామ్రాజ్యమున |
| 24. యిర్మీయా | పరదేశయులుగా |
| 25. విలాపవాక్యములు | ఉండుటకు ముందు |
| 26. యెహెజ్కేలు | పరదేశీయులుగా |
| 27. దానియేలు | ఉన్నప్పుడు |
| 28. హోషేయ | ఉత్తర సామ్రాజ్యమున |
| 29. యోవేలు | పరదేశీయులుగా |
| 30. ఆమోసు | ఉండుటకు ముందు |
| 31. ఓబద్యా | అన్యజనులు |
| 32. యోనా | సంభవించబోతున్న వాటిని చెప్పుట. |

33. మీకా
34. నహూము
35. హబక్కూకు
36. జెఫన్యా

---


37. హగ్గయి
38. జెకర్యా
39. మలాకీ

చరిత్ర పుస్తకములు




కావ్య పుస్తకములు

ముందుగా జరుగబోవు వాటి గురించి చెప్పు పుస్తకములు



## రెండవ 2000 సంవత్సరములు, భాగము-3
## మధ్య నిబంధన కాలము.

**12) ప్రపంచంలోని ప్రాదేశిక చక్రవర్తులు :** మధ్య నిబంధన కాలము జరుగుతున్నప్పుడు యూదులు వారి సొంత ప్రదేశానికి తిరిగి వచ్చినప్పటికిని మిగిలిన చక్రవర్తుల ఆధీనంలో ఉండెను. దానియేలు క్రీ.పూ. 500 సంవత్సరములో ఆ చక్రవర్తుల గురించి వ్రాసెను (దానియేలు 2:31-45)

**ఎ) బబులోనియులు :** క్రీ.పూ 500 సంవత్సరంలో యూదులు బబులోనీయులకు 70 సంవత్సరములు బానిసలుగా ఉండెను (దానియేలు 2:37-38, 7:4) (7& 11) వ పేజీ కూడా చూడండి.

**బి) పారశీయులు :** క్రీ.పూ 400 సంవత్సరములో పారశీయులు బబులోను దేశమును జయించెను. క్రీ.పూ 539వ సంవత్సరములో నెహెమ్యా ద్వారా యూదులు యెరుషలేమునకు తిరిగి వెళ్ళి పరిపాలించెను. ఇది పాత నిబంధన గ్రంథము ముగింపు నెహెమ్యా తరువాత, యూదులను యాజకులు మరియు పారశికులు పరిపాలించెను (దానియేలు 2:39, 7:5)

**సి) గ్రీసులు :** క్రీ.పూ 300 సంవత్సరములో గ్రీసులలో గ్రేట్ అలెగ్జాండర్ మొత్తం ప్రపంచాన్ని జయించెను. అలెగ్జాండర్ అరిస్టాటిల్‌కు స్నేహితుడు( గ్రీసులో ఆకరి ముగ్గురు సంప్రదాయ పండితులు : సొక్రటీసు, ప్లాటో మరియు అరిస్టాటిల్) పడమటిన ఉన్న ప్రపంచమంతటిని జయించినప్పటికిని 32వ సంవత్సరంలో చనిపోయెను. అతని రాజ్యమును 4 గొప్ప సామ్రాజ్యములుగా విభజించెను. ఒకరు మాసిదోనియాను పరిపాలించెను (గ్రీసు), మరియు వారిలో ఒకరు చిన్న ఆసియాను పరిపాలించెను (టర్కి) మరియొకరు సిరయాను, మరియొకరు ఐగుప్తును పరిపాలించెను. సాధారణంగా ఐగుప్తులో యూదులు విశేషమైన వారుగా ఉండెను (పొటాలమిగా పిలువబడును) మరియొకరు సిరియనులు (సిలియుసిడ్‌గా పిలువబడును) (దానియేలు 2:39,7:6).


**డి) ఐగుప్తీయులు :** క్రీ.పూ 200 సంవత్సరములో యూదులు ఐగుప్తులోని ఫటోలిమైస్ ఆధ్వర్యంలో శుద్ధముగా నడిపింపబడెను. ఐగుప్తులు యూదులకు అనుకూలముగా ఉండి అలెగ్జాండర్ పాత నిబంధనను స్వచ్ఛమైన హెబ్రీ భాష నుండి గ్రీకు భాషలోకి అనువాదం చేయుటకు సహాయపడెను. ఈ అనువాదమును బైబిల్ యొక్క ప్రాచీన భాషాంతరము అని అంటారు (లేదా LXX) ఈ భాషాంతరమును క్రీస్తు కాలంలో అపొస్తలులు ఉపయోగించెను.

**ఇ) సిరియనులు :** క్రీ.పూ 100వ సంవత్సరములో సిరియాలోని సెలియుసిడ్స్ ద్వారా యూదులు హింసింపబడెను, ముఖ్యముగా వారి యొక్క రాజు Antiochus IV Epiphanes ద్వారా క్రీ.పూ 198లో సిరియనులు యూదులను ఐగుప్తునకు తీసుకొని వెళ్ళెను క్రీ.పూ 175తో యూదుల దేవుడైన యెహోవా బలిపీఠము వద్ద పందిని తీసుకుని వచ్చి దహనబలిని అర్పించెను మరియు అనేక మంది యూదులను చంపెను. యూదులలో


పాత యాజకుడైన మతాతియస్ పేరు గల వ్యక్తి యొక్క కుమారులు సిరియనులను బెదిరించి వారికి వ్యతిరేకంగా గొౖరెల్లా – రకమైన యుద్ధమును ప్రారంభించెను. యూదుల యొక్క సైన్యం మక్కాబీయులుగా పిలువబడెను. (మతాతియస్ కుమారులలో ఒకరు) తరువాత హసోనియన్స్ (తరువాత ఆయన తండ్రి) క్రీ.పూ 165వ సంవత్సరంలో Dec 25న వారు మందిరమును శుభ్రము చేసి దహన బలులను ఇచ్చుట ప్రారంభించెను. ఇప్పటికి యూదులు సెలవు దినముగా ప్రకటించుట ఆచారముగా ఉండెను. ఆ యొక్క సెలవు దినము హనుకా అని పిలువబడును. యూదుల యొక్క స్వాతంత్రం గురించి క్రీ.పూ మొదటి శతాబ్దం మధ్య కాలము నుండి ఈ యుద్ధము ప్రారంబింపబడెను.


**ఎఫ్) రోమియులు :** క్రీ.పూ 50వ సంవత్సరములో Julius Caesar నాయకత్వము క్రింద రోమియులు క్రొత్త రాజ్యమును చక్రవర్తులుగా ఏలెను (దానియేలు 2:40,7:7) ఎందుకనగా పాత మక్కాబిములు/ హాస్మోనియుల కుటుంబము నాయకత్వం కోసం కొట్లాడు కొనెను, హాస్మోనియులను నడిపించుటకు రోమియులు ఒక వ్యక్తిని నియమించెను. అతని పేరు Antipater యూదులు వారి కంటే ఎక్కువగా పరిపాలించారా లేదా తక్కువగా పరిపాలించారా అని Antipater సిద్దపరచెను. ఇతను ఏదో మీయులకు చెందినవాడు (ఏశావు వంశస్థుడు) వారు అబ్రహాము మరియు ఇస్సాకు, ఏశావుల వద్ద నుండి వచ్చిన వారు కాని ఇశ్రాయేలీయులు కాదు. (3 & 6 వ పేజీలు చూడండి).

తరువతా (కీ.పూ 44వ సంవత్సరములో Julius Caesax అతని మేనల్లుడు అయిన Augustus Caesar చేత చంపబడెను. ఇతను ఐగుప్తులోని పడమటి ప్రపంచమును పరిపాలించెను, Antipater యొక్క కుమారుడు రోమాలో యూదులకు రాజుగా అభిషేకింపబడెను. అతనిని గొప్ప హేరోదు అని పిలుస్తారు మొదట హేరోదు యూదుల పట్ల మంచిగా ఉండెను. ఇతను మక్కాబీ నాయకుడి యొక్క మనమరాలిని వివాహంచేసుకొనెను. ఇతను యూదులకు చాలా కట్టడాలను స్థాపించెను, మరియు మందిరమును బాగుచేసెను. అయితే అతను పిచ్చివాడై అతని భార్య మరియు కుమారులను చంపివేసెను ఎందుకనగా అతని సింహాసనము నుండి తీసివేయాలని ఆలోచించెను ఎప్పుడైతే తూర్పు దేశపు జ్ఞానులు బెత్లహేమునకు వచ్చెనో (మలాకీ 5:2) “యూదుల రాజు”ను వారు వెదకుచున్నప్పుడు హేరోదు బెత్లహేములోని చిన్న పిల్లలను చంపుట ప్రారంభించెను (మత్తయి 2:1–18)



ROMANIA
BULGARIA
BLACK SEA
Istanbul
Philippi
GREECE
AEGEAN
SEA
Troas
ASIA MINOR
TURKEY
GALATIA
TURKEY
Athens
Ephesus
Corinth
Tarsus
Haran
Antioch
CYPRUS
CRETE
SYRIA
LEBANON
Damascus
Capernaum
Sea of Galilee
Nazareth
ISRAEL
Jordan River
Jerusalem
MOAB
Dead Sea
EDOM
Kadesh
Barnea
JORDAN
EGYPT
LIBYA
EGYPT
SINAI
MIDIAN
RED
SEA

# రెండవ 2000 సంవత్సరములు
## భాగము -3
## మధ్య నిబంధన కాలము




ప్రపంచ రాజ్యములు




దానియేలు 2:31-45

**రెండవ 2000 సంవత్సరములు**

12 ______________________

A ______________________


B ______________________

C ______________________

D ______________________

E ______________________

F ______________________



## క్రొత్త నిబంధన గ్రంథము
## యేసు క్రీస్తు యొక్క జీవితము, భాగము-1

**1) క్రీస్తు పుట్టుక :** యేసుక్రీస్తు (అనగా మెస్సయ్య, ఖచ్చితముగా అభిషేకింపబడినవాడు) కన్య మరియ గర్భమున యూదాగా పిలువబడే బెత్లహేము అను చిన్న పట్టణములో జన్మించెను (యెషయా 7:14, మత్తయి 1:23, మరియు లూకా 2:1-20) మరియు తన భర్త అయిన యోసేపుతో కలిసి సొంత గ్రామము అయిన నజరేతు అను పట్టణమునకు ప్రయాణము చేసెను (మత్తయి 1:18-25). ఎందుకనగా ఆ ఊరిలో ఉండే జనుల యొద్ద పన్ను తీసుకొనెను. కావున వారు బెత్లహేము ప్రజా సంఖ్యలో వ్రాయబడుటకు వెళ్ళెను (మత్తయి 1:18-25)

**2. ఐగుప్తునకు వెళ్ళుట :** కొంత కాలం తరువాత, తూర్పుదేశము జ్ఞానులు ఆకాశంలో ఉన్న నక్షత్రమును అనుసరిస్తూ యెరుషలేమునకు వచ్చిరి. మెస్సయ్య బెత్లహేములో జన్మించాడు అని హేరోదు ప్రధాన యాజకులు మరియు శాస్త్రుల ద్వారా వినెను. (ఇది మీకా 5:2లో వ్రాయబడినది). జ్ఞానులు అక్కడికి వెళ్ళుటకు హేరోదు నడిపించెను. జ్ఞానులు యేసును యూదులకు రాజు అని పిలిచినందువలన హేరోదు యేసుని చంపించడానికి ప్రయత్నించెను అప్పుడు జ్ఞానులు హేరోదు వద్దకు తిరిగి రానందువలన బెత్లహేములో 2 సంవత్సరములలోపు ఉన్న పసిపిల్లలను చంపించెను దేవదూత యోసేపునకు ప్రత్యక్షమై ఇక్కడ ఆపద సంభవించెనని చెప్పి, నీ కుటుంబమును తీసుకొని ఐగుప్తునకు వెళ్లమని ఆజ్ఞాపించెను (హోషేయ 11:1; మత్తయి 2:1-8)

**3. నజరేతుకు తిరిగి వచ్చుట :** హేరోదు చనిపోయిన తరువాత దేవదూత ఐగుప్తులో ఉన్న యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమయి ఇశ్రాయేలు దేశమునకు తిరిగి వెళ్ళమని చెప్పెను (మత్తయి 2:19) తరువాత యోసేపు మరియు మరియ యేసు వారి సొంత స్థలమైన నజరేతునకు వచ్చిరి (లూకా 2:39).

**4. ఆయన 12వ సంవత్సరములో దేవాలయములో బోధించుట :** ఆయన 12 సంవత్సరముల వయస్సు గలవాడైనపుడు యోసేపు మరియు మరియ యెరుషలేమునకు వెళ్ళిరి వారు తిరిగి నజరేతునకు వెళ్ళినప్పుడు ఒక దిన ప్రయాణము సాగిపోయిన తరువాత తమ బంధువులలోను ఆయనను వెదకుచుండిరి ఆయన కనపడనందున ఆయనను వెదకుచు యెరుషలేమునకు తిరిగి వచ్చిరి. ఆయన దేవాలయములో భోధించుచుండగా వారు ఆయనను చూచెను (లూకా 2:31-52).

**5. ఆయన 30వ సంవత్సరములో యోహాను చేత బాప్తీస్మము పొందుట :** యోసేపు చనిపోతున్నాడను సందర్భరంలో కుటుంబమునకు ఆధారముగా యేసును తయారు చేసెను. ఆయన యోసేపును చూచి వర్తకమును చేయుట నేర్చుకొనెను (మత్తయి 13:55) అయితే ఆయనకు 30 సంవత్సరములు వయస్సు ఉన్నప్పుడు యోహానుచే బాప్తీస్మము పొంది, ప్రజా పరిచర్య ప్రారంభించెను (ఎవరు అంత త్వరగా అదే

సంవత్సరములో పరిచర్య ప్రారంభించలేదు) క్రీస్తు యొక్క బాప్తీస్మము దక్షిణమున యొర్ధాను నది తీరమున, ఉత్తర భాగమున మృత సముద్రము నది తీరమున ఇవ్వబడెను (మత్తయి 3:13-17).

**6) సాతానుచే శోదింపబడుట :** దేవుని యొక్క ఆత్మ తండ్రియైన కుమారునిచే 40 దినములు యూదాలోని అరణ్యమునకు కొనిపోబడి, సాతానుచే శోదింపబడెను. (మత్తయి 4:1-11).

**7) మొదటిగా శిష్యులను పిలచుట :** దేవుడు శోధింపబడిన తరువాత, యోహాను ప్రజలకు బాప్తీస్మమిస్తున్న ప్రదేశానికి యేసుక్రీస్తు తిరిగి వెళ్ళి యోహానును, ఆంద్రేయను కలిసెను. వారు బాప్తీస్మమిచ్చు యోహాను యొక్క శిష్యులు (యోహాను 1:35-42) అయితే వారు యేసును వెంబడించుట ప్రారంభించిరి. తరువాత ఆయన పేతురు, ఫిలిప్పి మరియు నతానియేలును శిష్యులనుగా ఎన్నుకొనెను (యోహాను 1:44-51) తరువాత వారు కానాలో వివాహమునకు వెళ్ళెను, యేసు నీళ్ళను ద్రాక్షారసముగా మార్చిన ప్రదేశము. ఇది ఆయన చేసిన మొదటి అద్భుత కార్యము (యోహాను 2:1-12)

**8) క్రొత్తగా జన్మించుట గురించి నికోథేముతో సంభాషించుట:** కపెర్నహూమును సందర్శించిన తరువాత (పేతురు యొక్క నివాసగృహము), యేసు, ఆయనతో పాటు నూతన శిష్యులు దక్షిణ యెరుషలేము వరకు పస్కా పండుగ చేసెను (యోహాను 2:12-13) యూదా పారశీయుడైన నికోథేయు అను పేరుగల వ్యక్తి (యోహాను 2:14-25) మందిరము వద్ద మార్చబడి, తిరిగి జన్మించాలి అని చెప్పెను (యోహాను 3:7) (21వ పేజీలో పారశీయులకు సంబంధించిన వివరములను చూడండి).

# యేసు క్రీస్తు యొక్క జీవితము
# భాగము-1

## కార్యక్రమము

1. ______________________________
______________________________

2. ______________________________
______________________________

3. ______________________________
______________________________


4. ______________________________
______________________________

5. ______________________________
______________________________

6. ______________________________
______________________________

7. ______________________________
______________________________

8. ______________________________
______________________________



## క్రొత్త నిబంధన గ్రంథము
## యేసు క్రీస్తు యొక్క జీవితము, భాగము-2

**9) సమరయలో బావివద్ద ఉన్న స్త్రీ :** తరువాత యెరుషలేము నుండి తిరిగి వెళ్ళుచు దేవాలయమును పరిశుభ్రము చేస్తూ, నికోధేముతో మాట్లాడుతూ, యేసు మరియు ఆయన శిష్యులు యెరుషలేములో క్రొత్త విశ్వాసులు, ఉత్తర వైపున ఉన్న యూదుల వద్ద ఉండెను (యోహాను 4:1-2, లూకా 3:19-20) వారు తిరిగి గలిలయ వెళ్ళుచుండగా ఆ మార్గములో యేసు పాత నిబంధన గ్రంథములో చేసిన వాగ్ధానం ప్రకారము ఆయన మెస్సయ్య, అని బావి వద్ద ఉన్న స్త్రీతో చెప్పెను.

**10) ఆయన గలిలయలో గొప్ప సేవ చేయుట :** ఆయన గలిలయ తిరిగి వచ్చినప్పుడు గలిలయ చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాలలో గొప్ప సేవ ప్రారంభించెను. ఆ ప్రదేశంలో చాలా భోదలను భోదిస్తూ, స్వస్థపరుస్తూ ఉండెను. ఉదాహరణకు ఆయన కొండ మీద ప్రసంగించుట (మత్తయి 5-7) ఈ గొప్ప గలిలయలో ఒక సంవత్సరం గొప్ప సేవ చేసెను మరియు రెండవ సంవత్సరము మరియు, 33 1/2 సంవత్సరములు ఆయన ప్రజా పరిచర్య చేసెను అని నమోదు చేయబడింది.

**11) ఆయన బెతెస్థ కోనేరు వద్ద స్వస్థిపరచుట :** యెరుషలేములో బెతెస్థ అను ఒక కోనేరు కలదు. వ్యాధి గలవారు ఆ నీటిలోకి దిగి స్వస్థత పొందుదురు యేసు యెరుషలేము ప్రాంతము నుండి గలిలయ ప్రదేశమునకు ప్రయాణము చేయుచున్నప్పుడు ఆయన కోనేటిని దర్శించిన సమయంలో అక్కడ ఒక మనుష్యుడు వ్యాధి గ్రస్థుడై నడువలేని పరిస్థితులలో ఉండెను. అతనిని యేసు స్వస్థపరచెను అతను గంతులు వేయుచు ఆనందముతో ఆ మార్గము గుండా వెళ్ళెను (యోహాను 5)

**12) అన్యస్త్రీ యొక్క కుమార్తెను స్వస్థపరచుట :** మూడవ సంవత్సరములో యేసు ఉత్తర గలిలయకు రెండు ప్రయాణములు చేసెను. మొదటిది ఫెనికయలో స్త్రీ యొక్క కుమార్తెను స్వస్థపరచెను (మత్తయి 15:21-28, మార్కు 7:24-30) ఎందుకనగా ఆమె అన్య స్త్రీగా సూచింపబడినది.

**13) ఆయన రూపాంతరము :** ఉత్తర వైపున ఆయన రెండవ ప్రయాణములో హెర్మోను కొండను దర్శించెను అక్కడ ఆయన రూపాంతరము చెందెను, ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశించెను మరియు ఆయన వస్త్రములు తెల్లనివిగా ప్రకాశించెను (మత్తయి 17:1-13; మార్కు 9:2-13, లూకా 9:28-36)

**14) ఆయన యెరుషలేమునకు వెళ్ళుట :** నాల్గవ సంవత్సరము ప్రారంభములో యేసు ప్రజలకు భోదించుచు వారిని స్వస్థపరచుచుండగా, చివరి రోజులలో ఆయన గలిలయ ప్రాంతమును విడిచిపెట్టి, యెరుషలేమునకు శీర్షికగా ఉండెను కొన్ని నెలల తర్వాత ప్రపంచంలో ఉన్న పాపముల గురించి ఆయన సిలువవేయబడెను (లూకా 9:51-56; యోహాను 7)

**15) ఆయన లాజరును సజీవునిగా లేపుట :** యెరుషలేములో పారశీయులకు మధ్య క్రీస్తును గురించి కొన్ని సంఘర్షణలు తలెత్తెను ఎందుకనగా క్రీస్తును గొర్రెల కాపరిగా మరియు ఒకరు దేవుడైన తండ్రిగా వదిలి యొర్ధానును దాటి వెళ్ళెను. కాని చనిపోయిన లాజరును లేపుటకు ఆయన తిరిగి వచ్చెను (యోహాను 11) ఆయన మరల తిరిగి యొర్ధానును దాటి మరల పెరియాకు తిరిగి వచ్చెనని వార్త తెలిసెను, అప్పుడు ఆయన చాలా పరిచర్యలు చేసి విడిచిపెట్టుట గురించి భోధించెను (మత్తయి 19:3-12) మరియు ధనికులైన యువకులకు భోధించెను (మత్తయి 19:16-30) రెండవ సారి యెరుషలేమునకు తిరిగి వెళ్ళినప్పుడు, యెరికోలో జెక్కయ్యను మేడిచెట్టు దిగి రమ్మని చెప్పెను (లూకా 19:2-10).

**16) చివరి వారము :** చివరి వారములో జరిగిన కొన్ని కార్యక్రమములు : యేసు యొక్క జయము ద్వారా యెరుషలేములో ప్రవేశించుట (మార్కు 11:1-11), మందిరమును రెండవ సారి శుభ్రము చేయుట (మార్కు 11:12-19), ఎక్కువగా భోధించుట, యుగాంతము గురించి కూడా ప్రవచించుట (మత్తయి 24-25), స్త్రీ చేత అభిషేకింపబడుట (మార్కు 14:1-11), పైన ఉన్న గది గురించి ప్రవచించుట (యోహాను 13:17), చివరి విందు (మత్తయి 26:20-29), బందింపబడి సిలువ చేయబడుట (మత్తయి 26:47- 27:56), తిరిగి లేచుట మరియు ప్రత్యక్షమగుట (మత్తయి 28).

# యేసు క్రీస్తు యొక్క జీవితము
## భాగం-2

### కార్యక్రమములు

9. ______________________________

______________________________

10. ______________________________

______________________________

11. ______________________________

______________________________

12. ______________________________

______________________________

13. ______________________________

______________________________

14. ______________________________


______________________________

15. ______________________________

______________________________

16. ______________________________

______________________________



# అపొస్తలుల కార్యయములు మరియు అపొస్తలులలో

# ఎఫెసీయులు, భాగము-1

క్రొత్త నిబంధన గ్రంథములో దాదాపుగా 0 నుండి క్రీ.శ 100వ శతాబ్దం వరకు చూస్తాము. దీనిని నాలుగు రకాలుగా విభజించారు (1) క్రీస్తు జీవితం (0 నుండి క్రీ.శ 30) 2) యూదాలో పేతురు సేవా (క్రీ.శ 30 నుండి క్రీ.శ 40) 3) పౌలుసువార్త దండయాత్ర (క్రీ.శ 40 నుండి 70) మరియు 4) అపొస్తలుడైన యోహాను ఎఫెసీకు బయట చేసిన సేవ (క్రీ.శ 70 నుండి 100). ఇక్కడి మనము దాదాపుగా 10 సంవత్సరములలో క్రీ.శ 30 నుండి 40) క్రీస్తు మరణం నుండి పౌలు సువార్త యాత్రను మనము చూస్తాము. మొదటిగా పేతురు సేవను మరియు పౌలు పరిచర్యను చూస్తాము ఇది అపొస్తలుల కార్యములు 12 అధ్యాయాలలో ఇవ్వబడింది.

**అపొస్తలుల కార్యములు 1 ఆరోహణము :** యేసు సిలువలో మరణించిన తరువాత ఆయన మరణమును జయించి తిరిగి లేచెను. యేసు 40 దినములు చాలా మందికి కనిపించెను. (1కొరింధి 15:3-8) అపొస్తులందరు కూడుకొనిన తరువాత యేసు యెరుషలేములో వారితో, పరిశుద్ధాత్మ వచ్చువరకు వేచిఉండుడి అని చెప్పెను. (అపోస్తలుల కార్యములు 1:1-8) తరువాత ఆయన ఆకాశంలోనికి ఆరోహణమాయెను (అపొస్తలులకార్యములు 1:9-11).

**అపొస్తలుల కార్యములు 2 పరిశుద్ధాత్మ వచ్చుట :** కొన్ని దినములు తరువాత వేగముగా వీచు బలమైన గాలి వంటి ఒక ధ్వనితో కూడా పరిశుద్ధాత్మ ఆకాశము నుండి వచ్చెను. ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాట్లాడసాగిరి. ఆ సమయంలో అక్కడ కూడియున్న ప్రజలకు శిష్యులు యేసుని గూర్చి ఏమి చెప్పిరో వారికి అర్ధమాయెను దాని తరువాత 3000 మంది ప్రజలు క్రైస్తవులుగా మారుటకు పరిశుద్ధాత్మ సహాయపడెను.

**అపొస్తలులకార్యములు 3-5 పేతురు మరియు యోహాను బందింపబడుట మరియు విడిపింపబడుట :** పేతురు ప్రసంగిస్తున్నప్పుడు అతను మరియు యోహానులు యూదుల నాయకుల చేత బందింపబడిరి. యేసుని పేరున భోధించకూడదు మరియు మాట్లాడకూడదు అని వారికి ఆజ్ఞాపించెను కాని పేతురు మరియు యోహానులు కన్నవాటిని, విన్నవాటిని గురించి మేము మాట్లాడకుండా ఆపలేము అని జవాబు ఇచ్చెను. (అపొస్తలుల కార్యములు 4:18-20)

**అపొస్తలుల కార్యములు 6-8 మొదటి సేవకులు-** ఇప్పుడు ఇక్కడ 8000 మంది క్రొత్త విశ్వాసులు ఉన్నారు (అపొస్తలుల కార్యములు 2:42, 4:4) యెరుషలేములో సెలవు దినముగా ప్రకటించిన పస్కా పండుగకు వచ్చినవారు వీరు ప్రతి ఒక్కరిని సహాయము చేయుటకు మొదటి సేవ చేయువారిని ఎన్నుకొనెను. వారిలో ఒకరు స్టేఫెను యెరుషలేములో మత విరోధము చేత

చంపబడెను. మరియొకరు ఫిలిప్పు అపొస్థులుల ద్వారా గాజాకు, సమరయకు మరియు కైసర్యకును సువార్తను వ్యాపించడానికి సహాయపడెను.


**అపొస్తలుల కార్యములు9 పౌలు రక్షణ పొందుట :** యూదులలో యవ్వనస్థుడైన పౌలు యేసు దేవుడు అని నమ్మక అసూయ కలిగి ఉండెను, (ఇతను స్టీఫెనును చంపించెను) ఇతడు క్రైస్తవులను హింసించడానికి గొప్ప అధికారమును కలిగిఉండెను ఆ మార్గములో పౌలుకు యేసుక్రీస్తు దర్శనము కలిగెను సౌలును, పౌలు అని కూడా పిలుస్తారు 10 సంవత్సరముల దేవుని వాక్యమును చదవడానికి బయట వైనున నివసించెను.

**అపొస్తలుల కార్యములు 10 పేతురుకు ఆహరము గురించి దర్శనము :** ఈ సమయంలో పేతురు దక్షిణ ప్రాంతములో ఉన్న యూదుల విశ్వాసులకు భోదిస్తూ నడిపిస్తూ ఉండెను. జొప్పాలో ఉన్నప్పుడు దేవుడు ఆహారమును గురించి పేతురుకు దర్శనం ఇచ్చెను. మోషే ధర్మశాస్త్రము ప్రకారము అది అపవిత్రమైనది కొర్నేలు అను పేరు గల అన్యస్థులైన స్నేహితులు మరియు బంధువులు కూడి ఉండెనో వారిని నడిపించుటకు దేవుడు పౌలును ఎన్నుకొనెను. అప్పుడు దేవుడు సంఘము కేవలం యూదులకు మాత్రమే కాదు అని భోదించుట ప్రారంభించెను. ఈ సమయంలో యాకోబు, యేసుయొక్క శరీర సంబంధమైన సహోదరుడు, రోమాలో చెదరగొట్టబడిన యూదా విశ్వాసుల కోసం యాకోబు పుస్తకాన్ని వ్రాసెను. బహుశా ఇది క్రొత్త నిబంధనలో మొదట వ్రాయబడిన పుస్తకము.

**అపొస్తలుల కార్యములు 11 అంతియొకయలో పౌలు మరియు బర్నబా :** అంతియొకయలో మందిరమును అభివృద్ధి చెందించడానికి యెరుషలేమునకు పంపబడిన ముఖ్యమైన విశ్వాసి అతనితో పని చేయుటకు సౌలును (పౌలు) ఎన్నుకొనెను యెరుషలేములోని పేదలకు అంతియొకయలోని విశ్వాసులైన పౌలు మరియు బర్నబా ద్వారా వాక్యము అందించడానికి యెరుషలేమునకు పంపబడెను.

**అపొస్తలుల కార్యములు 12 పేతురు బందింపబడి దేవదూతల ద్వారా విడిపింపబడుట.** హేరోదు క్రైస్తవులను భాదించుట ప్రారంభించెను ఈయన అపొస్తలుడైన యాకోబును (యోహాను సహోదరుడు) చంపెను. ఇతను పేతురును బందించి చెరసాలలో పెట్టించెను. అయితే విశ్వాసులు ప్రార్ధించుట ప్రారంభించెను, అయితే పేతురు దేవదూతల ద్వారా చెరసాల నుండి విడిపింపబడెను.

# అపొస్తలుల కార్యములు మరియు అపొస్తలులో ఎఫెసీయులు
# భాగము - 1, 100 క్రొత్త నిబంధన సంవత్సరములు




## యూదాలో మందిరము

అపొ-1
క్రీ.శ 33 ____________________

అపొ-2
క్రీ.శ 33 ____________________

అపొ-3-5
క్రీ.శ 33 ____________________


అపొ-6-8
క్రీ.శ 33-34 ____________________

అపొ-9
క్రీ.శ 35 ____________________

అపొ-10
క్రీ.శ 41 ____________________

అపొ-11
క్రీ.శ 41 ____________________

అపొ-12
క్రీ.శ 42 ____________________



## అపొస్తలుల కార్యయములు మరియు అపొస్తలులలో ఎఫెసీయులు, భాగము-2

**అపొస్తలుల కార్యములు 13-14 మొదటి సువార్త దండయాత్ర-** పౌలు, బర్నబా మరియు యోహాను మార్కు మొదటి సువార్త దండయాత్రను ప్రారంభించెను అయితే వారు సైవరస్‌ను దర్శించినప్పుడు యోహాను మార్కు వారిని విడిచి వెనుకకు వెళ్ళిపోయెను తరువాత వారు ఇద్దరు గలతియకు కొనసాగెను అక్కడ పౌలు క్రొత్త నిబంధన గ్రంథములో గలతియ పత్రిక వ్రాసెను.

**అపొస్తలులకార్యములు 15 యెరుషలేము సభ :** ఎప్పుడైతే అన్యజనులు క్రైస్తవులుగా మారెనో మొదట యూదుల మధ్య ఒక పెద్ద చర్చ ప్రారంభమాయెను. అపొస్తలులు అందరు యూదులు, యేసు యూదుడు, మొదటి విశ్వాసులు యూదులు, మరిముఖ్యముగా అన్యజనులు మందిరములో ఒక భాగము కాదు అని వారి ఆలోచన కాని ఇప్పుడు అంతియొకమలోని విశ్వాసులతో మొదటి పరిచర్య ప్రమాణము, సున్నతిలేని అన్యజనులు ప్రారంభించెను. మోషే నియమం ప్రకారం యేసుని తమ దేవుడు మరియు రక్షకునిగా ఎవ్వరైనా విశ్వసించవచ్చు కేవలం యూదులు మాత్రమే కాదు. అన్యులైన విశ్వాసులుకు ఈ నియమము వర్తిస్తుందా? వారి ఆచారాలను వదలి సున్నతి పొందినవారు యూదులై ఉండాలా? యెరుషలేము సంఘము ఈ ప్రశ్నలకు జవాబులను ఈ విధంగా ఇచ్చెను. వారి సమాధానం కాదు – అన్యజనులైన విశ్వాసులు యూదులుగా ఉండవలసిన అవసరం లేదు.

**అపొస్తలుల కార్యములు 16-18 రెండవ సువార్త దండయాత్ర :** యెరుషలేము సభ తరువాత, అంతియొకయలో పౌలు రెండవ సువార్త దండయాత్రను విడిచిపెట్టెను ఈ సమయంలో సీలలో దండయాత్ర చేసెను ఈ ప్రయాణము గ్రీసు వరకు పొడిగింపబడెను. లైస్త్రాలో తిమోతి ఈ సమూహాముతో చేరెను మరియు త్రోయలో లూకా బేరెను కొరింథి ముఖ్యమైన పట్టణము అయినప్పటికిని పౌలు అక్కడ ఒక సంవత్సరమున్నర నివసించెను ఈ ప్రయాణములో పౌలు తిమోతిని థెస్సలోనియులు ఏమి చేయుచున్నారో చూచిరమ్మని పంపెను. అక్కడి నుండి మంచి వార్తను అందుకొనెను, అప్పుడు పౌలు 1 & 2 థెస్సలోనికయలకు పత్రికలను వ్రాసెను. అయినప్పటికి పౌలు యొక్క ప్రయాణముతో సంబందం లేకుండా మత్తయి సువార్త మరియు మార్కు సువార్త వ్రాయబడెను.


**అపొస్తలులకార్యములు 19-21 మూడవ సువార్త దండయాత్ర :** పౌలు యెరుషలేమును దర్శించిన తరువాత మరల అంతియొకయలో మూడవ సువార్త దండయాత్రను ప్రారంభించెను. ఎక్కువ సమయం (3 1/2 సంవత్సరములు) ఎఫెసీలో నివసించెను. మూడవ క్రైస్తవుల ముఖ్య పట్టణముగా ఎఫెసీ అభివృద్ధి చెందెను. (యెరుషలేము మరియు అంతియొకయ తరువాత) పౌలు ఎఫెసీలో ఉన్న సమయంలో రోమియులకు వ్రాసిన పత్రిక మరియు 1&2 కొరిధీ పత్రికలను వ్రాసెను. తరువాత పౌలు గ్రీకు పట్టణములను తిరిగి దర్శించెను

మరియు ఎఫెసీలో ఉన్న పెద్దలను హెచ్చరించి యెరుషలేమునకు తిరిగివెళ్ళెను.

**అపొస్తలుల కార్యములు 22-28 రోమాకు ప్రయాణము-** పౌలు యెరుషలేములో బందింపబడిన తరువాత రెండు సంవత్సరములు కైసర్య ఆధ్వర్యంలో చెరసాలలో ఉంచుటకు తీసుకొనివెళ్ళెను. అక్కడ కైసర్యలో రోమా గవర్నర్ ఫెలిక్స్ ద్వారా ఆత్మ రక్షణ అందించెను. ముందు క్రొత్త అధికారి ఉన్నప్పుడు పౌలు రోమా పౌరసత్వం కోసం ధరఖాస్తు చేసెను అతను రోమాకు వెళ్ళినప్పుడు ముందుగా కైసర్యలో ధరఖాస్తు చేసెను తరువాత సముద్రంలో వెళ్ళుచున్నప్పుడు పడవ విరిగిపోవడం మరియు అద్దె ఇంటిలో రెండు సంవత్సరములు ఉంచడం, రోమాలో ఎన్నో సమస్యలను అనుభవించెను. ఆ సమయంలో చెరసాలలో ఉన్నప్పుడు ఎఫెసీ, ఫిలొమోను, కొలస్సి మరియు ఫిలిప్పియులకు పత్రికలను వ్రాసెను అదే సమయంలో పౌలుకు చెరసాలలో సహాయకూడిగా ఉన్న లూకా, లూకా సువార్తను మరియు అపొస్తలుల కార్యములను వ్రాసెను.


**ప్రకటన గ్రంధము:** యోహాను పత్మోసులో ఉన్నప్పుడు బైబిల్‌లోని చివరి గ్రంధమును క్రీ.శ 90లో వ్రాసెను క్రొత్తగా హింస ప్రారంభమాయెను మరియు యోహాను ఎఫెసీ తీరములో ఉన్న పత్మాసుగా పిలువబడె దీవిలో ఉండెను అక్కడ అతను ప్రకటన గ్రంధమును వ్రాసి ఎఫెసీకి తిరిగి వచ్చి అక్కడ చనిపోయెను.

# అపొస్తలుల కార్యములు మరియు అపొస్తుల ఎఫెసీయులు, భాగము -2




## ప్రపంచములో మందిరము

| | |
|---|---|
| అపొ 13-14 (క్రీ.శ 45)<br>____________________ | ఎఫెసీయులు తరువాత<br>____________________ |
| అపొ 16-18 (క్రీ.శ 46)<br>____________________ | ఎఫెసీలో యోహాను<br>____________________ |
| అపొ 16-18 (క్రీ.శ 52-54)<br>____________________ | ప్రకటన<br>____________________ |
| అపొ 19-28 ( క్రీ. శ 54-63<br>____________________ | |



## ఉపగ్రంథము

## పారశీయులు, సద్దుకములు మరియు ఎసెన్సస్‌ల యొక్క ఆరంభము

మధ్య నిబంధన కాలంలో యూదల యొక్క ఆరంభము మరియు కొన్ని కార్యములు ఇవ్వబడినవి. సాధారణముగా పాత నిబంధన గ్రంథము ప్రారంభము నుండి చివరి వరకు పెర్సియులు యెరుషలేము అంతటిని పరిపాలించెను. తరువాత యెరుషలేము పట్టణములో ఉన్న మందిరమును జెరుబాబేలు, ఎజ్రా, నెహెమ్యా మరియు చాలా మంది యూదుల చేత, జాతి నాయకులచేత తిరిగి కట్టబడెను (హోగ్గయి 1:1–11) కొంత మంది పట్టుదల కలిగిన యూదుల సమూహము, పరస్పర ప్రోత్సాహముతో ఆ బాద్యత వహించెను (మలాకీ 3:16) యూదుల సమూహోము, పరస్పర ప్రోత్సాహముతో ఆ భాద్యత వహించెను (మలాకీ 3:16) పెర్సియా గ్రీకుల పట్ల క్రూరత్వమును కలిగిఉండి, యూదా సంప్రదాయముల మీద గ్రీసుల బలమును దైవభక్తి గల సమూహములను ఆపెను.

వీరిలో ఒక సమూహోమును ఎసెన్సస్‌లుగా పిలుస్తారు వీరి యొక్క ఉద్దేశ్యము సంప్రదాయ బలమును పొందుకొను, సన్యాసులు వలె వ్యక్తిగతముగా సహోజీవనం చేయుట వీరు త్రోసివేయబడినవారై సమాజములోని గొడవలలో పాల్గొందురు మృత సముద్రము ప్రారంబము వద్ద జీవించుచున్న ఒక ఖురాన్ ప్రజల సమూహోము కనుగొనబడెను.

మరియొక సమూహమును అస్సిడియన్స్ అని పిలుస్తారు (కొన్ని సార్లు హస్సిడియన్స్ అని కూడా పిలుస్తారు) దీనికి అర్ధము “దైవభక్తి” లేదా “పవిత్రత” అయిన ప్రజలు” మక్కాబీయులు అస్సిడియన్స్ తో కలిసి సిరియనులు మరియు గ్రీకు దేశస్తులకు వ్యతిరేకంగా యుద్దానికి వెళ్ళెను (1 మక్కాబీసు 2:42) ఈ అసిడియన్స్ మాక్కాబీయులు సహోదరుల వరకు తోడ్పడెను మరియు అధికార పత్రాలు లేదా వంశపారంపర్యం లేకుండా ప్రధాన యాజకులైన మక్కాబీయులు ఆరోపితమును యూదులు అనుసరించెను వారిలో ఉన్న నాయకత్వం నుండి అస్సిడియన్స్ వేరు అయిపోయేను. వారు పెర్సిస్‌గా ప్రసిద్ధి అయినారు. ఈ పేరు హెబ్రి మరియు అరామిక్ పదము “సెపరాటిస్ట్” నుండి వచ్చినది. ఇది క్రీ.పూ 150వ సంవత్సరములో కనుగొనెను.

అస్సిడియన్స్ నుండి వేరు చేయబడిన వారిని పెర్సిస్‌గా పిలువబడెను, యూదా నాయకులు వీరిని కలుపుకొనెను ఆ సమూహోమును సద్దుసెస్స్ సద్దుసెస్స్ ప్రారంభమైనప్పుడు ఇది సరియైన విధముగా లేదు వారికి వారుగా తిరిగి ప్రధాన యాజకుడిగా Zadokసొలోమెను చేత ఎన్నుకోబడెను (1 రాజులు 2:35) ఇది సందిగ్ధమైనది కాని సేవకులు మతమును, ఐశ్వర్యముతో దారాళముగా అభివృద్ధి చేయును, మరియు వీరు ముఖ్యమైనవారుగా ఉండును, అయితే యోహోను Hyrcanus స్వతహోగా దీనిని చేర్చుకొనెను.

అయితే మధ్య నిబంధన కాలములో యూదుల మతమును మూడు రకములుగా విభజించెను.

1. ఎస్సెనిస్, సన్యాసులుగా ఏకాంతవాసము చేస్తూ మెస్సయ్య కోసం ఎదురు చూస్తూ ఉంటారు.

2. సాధారణముగా పారసిస్సలు ఎవరైతే యూదా సంప్రదాయాలను ఖచ్చితముగా పాటించుచున్న సాధారణ ప్రజల పట్ల వీరు సాంఘీక మరియు రాజకీయంగా సంరక్షించు విధముగా ఉంటారు.

3. సద్దుసిన్ అనువారు, ధారాళముగా ఐశ్వర్యము కలిగిన యాజకులు దేవదూతలు లేరని మరియు పునరుద్దారణము లేదని అబద్ద సిద్దాంతములను భోధిస్తూ ఉంటారు. అయితే యూదాయిజం – అభివృద్ధి చెందిన గ్రీకు మరియు రోమియులను ప్రభావితంచేయును.

# Relational concepts, INC.

## సంబంధిత భావనలు మన ఉద్దేశ్యము

ఎటువంటి ఖర్చు మరియు పోషణ లేకుండా కావలసిన Relational concepts, INC. is a (501) (c) (3) అను సంస్థ ఎటువంటి పన్ను లేకుండా స్వేచ్ఛగా చేసే సహాయము.

కళాశాలలో ప్రతి ఒక్క పాఠము సాధారణముగా సంవత్సరములోని సగభాగముగా రూపొందింపబడింది, అయితే ఇది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వేగముగా పూర్తిచేయడానికి సహాయపడును.

పరీక్షలలో ప్రతి పాఠము ఉపాధ్యాయుల నుండి విద్యార్థులు నేర్చుకోవడమే కాకుండా – భార్య భర్తలకు, పిల్లలకు, తల్లిదండ్రులకు, స్నేహితులకు సండేస్కూలు పిల్లలకు మరియు ప్రతి ఒక్కరికి అవసరము.

మీరు "ఉపాధ్యాయులు యొక్క పాఠశాలలో" భాగస్తులు కావాలంటే లేదా విద్యార్థులుగా లేదా ఉపాధ్యాయులుగా అభివృద్ధి చెందాలంటే Relational ను సంప్రదించండి.

## ఉపాధ్యాయుల యొక్క పాఠశాల

ఈ పుస్తకము మన "ఉపాధ్యాయుల యొక్క పాఠశాల"లో భోదించడానికి ఒక ప్రణాళిక భాగము ఈ పాఠశాలలో బైబిల్ కళాశాల స్థాయి కోర్సులను అందించు విధముగా ఒకరికి ఒకరు లేదా చిన్న సమూహాములుగా ఉన్న వారిని ఉపాధ్యాములుగా మార్చి ఎంపిక చేస్తాము, అనుభవము కలిగిన వారిగా అభివృద్ధి చేయుట మా ఆలోచన.

ప్రతి కోర్సుకు సంబంధించిన పుస్తకములు Relational concepts, INC. is a (501)
నుండి ఉచితముగా అందింపబడును క్రైస్తవ పుస్తకశాలలో దీనికి సంబంధించిన పుస్తకములు అందుబాదులో ఉండును మరియు దొరుకును.

## మన యొక్క ఉద్దేశ్యము

ప్రజలు దేవునితో సంబంధం కలిగి, క్రమ బద్ధమైన, భావనలను పొందుచూ స్త్రీ మరియు పురుషులు ప్రేరేపిత సూచనలు కలిగి ఉండడానికి ఈ పుస్తకం ప్రస్తుత జీవితంలో దేవునికి మరియు ప్రజలకు మధ్య ఉపయోగపడుతుంది.

మన మందిరములో ఉన్న క్రైస్తవులైన వైద్యులు, మెకానిక్‌లు, గృహిణులను, బంధువులను, న్యాయవాధులను, ప్లంబర్‌లను, వ్యాపారులను మొదలగు వారు మరియు ప్రభావితంగా మాట్లాడే వ్యక్తులను మనం చూస్తూ ఉంటాము.

ఇటువంటి ప్రజలు సాధారణంగా తమ వృత్తిని విడిచి బైబిల్ కాలేజికి వెళ్ళి తమ సమయాన్ని గడపలేరు. మన ఉద్దేశ్యము ఉత్తమమైన వారికి భోదించడం వారు ఎక్కడ ఉన్నా కుటుంబికులు మరియు ప్రజలకు భోధించాలి.

Printed by : **M. THOMAS & DANA**

**ENGLISH TO TELUGU TRANSLATION**

ఇంగ్లీషు నుండి తెలుగులోనికి అనువాదం

డి. సునీల్ కుమార్ & యన్. హవీలా

This booklet was compiled by David A. Dewitt, a graduate of michigan state University (B.S) and Dallas The ological seminary (Th.M.,jD.Min) This material is intentionally not copayrighted. please feel free to use any of it for any purpose at any time.